

# విభారె

## తెలుగు దినపత్రిక

## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 18-07-2025 సంపుటి : 07 సంచిక : 67 పేజీలు : 8 వెల : రూ 3-00

# సుజల స్రవంతి కాల్వకు శ్రీశైలం కృష్ణా జలాలు



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 17-మల్యాల – నందికొట్కూరు మండలం గురువారం నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల గ్రామం హెచ్ఎన్ఎస్ఎస్ పంపింగ్ స్టేషన్ వన్‌నుంచి హంద్రీనీవా సుజల స్రవంతి కాల్వకు శ్రీశైలం కృష్ణా జలాలను ఎత్తిపోతల ద్వారా నీటిని విడుదల చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.మల్యాలలోని హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు పంపింగ్ స్టేషన్ వన్ వద్దకు మధ్యాహ్నం 1.40 గంటలకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడురాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు మంగళ వాయిద్యాలతో ఆహ్వానం పలికి.. వేదమంత్రాలతో పండితులు ఆశీర్వచనం చేశారు.ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ ఎస్ ప్రాజెక్టుకు సంబంధించి జల వనరుల శాఖ అక్కడ ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను, ప్రాజెక్టు యొక్క అలైన్మెంట్ ఆయకట్టు, కృష్ణా రివర్ బేసిన్ మ్యాపులను సీఎం తిలకించారు. ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలను అధికారులు ముఖ్యమంత్రి వర్యులకు వివరించారు. అలాగే పంపింగ్ స్టేషన్ వ్యూ పాయింట్ నుంచి నీటిని పరిశీలించారు. అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పిమ్మట పంపింగ్ స్టేషన్ లో స్విచ్ ఆన్ చేసి శ్రీశైలం కృష్ణా జలాలను ఎత్తిపోతల ద్వారా హెచ్ఎన్ఎస్ఎస్ కాలువకు నీటిని విడుదల చేశారు. అనంతరం ప్రాజెక్టు పైకి చేరుకొని మల్యాల ఎత్తిపోతల వద్ద హంద్రీనీవా జలాలకు జలహారతులు ఇచ్చి, రైతుల హర్షద్వానాల మధ్య పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితోపాటు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ఎండి ఫారూఖ్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎస్పీ అధిరాజ్ సింగ్, ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు గిత్త జయసూర్య, భూమా అఖిలప్రియ, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గుమ్మనూరు జయరాం, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, జల వనరుల శాఖ సీఈలు ఎస్.కబీర్ భాష, నాగరాజు, టీజీపీ ఎస్ఈ ప్రతాప్, ఇరిగేషన్ ఎస్ఈ పాండురంగయ్య, ఆర్డీవో విశ్వనాథ్, ప్రాజెక్టు ఈఈలు, డిఇలు, నీటి సంఘాల ప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మల్యాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ఘన స్వాగతం

నంద్యాల/నందికొట్కూరు,స్వాతి కిరణం ప్రతినిధి జూలై, 17 :-నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల గ్రామంలో హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు జలాలకు జలహారతి, నీటి సంఘాల ప్రతినిధులు, రైతులతో ముఖాముఖి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు గురువారం ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ నుండి అల్లూరు మండలంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి.ఫరూక్, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి.జనార్ధన్ రెడ్డి, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, నందికొట్కూరు, పాణ్యం, ఆళ్లగడ్డ, గుంతకల్లు శాసనసభ్యులు గిత్త జయసూర్య, గౌరుచరిత భూమా అఖిలప్రియ, గుమ్మనూరు జయరాం, నంద్యాల పార్లమెంటు టిడిపి ఇంచార్జి మాండ్ర శివానంద రెడ్డి, ఆత్మకూరు ఆర్డీఓ అరుణజ్యోతి, పార్టీ నాయకులు తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం హెలిప్యాడ్ నుండి మల్యాల లో హంద్రీనీవా సుజల స్రవంతి పంపింగ్ స్టేషన్ నుంచి నీటి విడుదల, కృష్ణా జలాలకు జలహారతి కార్యక్రమం,






నీటి సంఘాల ప్రతినిధులతో ముఖాముఖి నిర్వహించే ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు.కార్యక్రమాలను ముగించుకొని తిరిగి సాయంత్రం అల్లూరు హెలిప్యాడ్ చేరుకున్న ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, డిఐజి ప్రవీణ్ కుమార్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి, శాసనసభ్యులు జయసూర్య, బుడ్డా రాజశేఖరరెడ్డి, నంద్యాల పార్లమెంటు టిడిపి ఇంచార్జి మాండ్ర శివానంద రెడ్డి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, ఆత్మకూరు ఆర్డీఓ అరుణజ్యోతి తదితరులు ఆత్మీయ వీడ్కోలు పలికారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు మంత్రులు, శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం హెలికాప్టర్లో ఓర్వకల్ ఎయిర్పోర్ట్ కు ముఖ్యమంత్రి బయలుదేరి వెళ్లారు.

## జగన్.. హంద్రీనీవా కాలువ గట్టుపై చర్చకు సిద్ధమా.. పయ్యావుల సవాల్

నంద్యాల జిల్లా, జులై 17: సీమ అభివృద్ధిపై దమ్ముంటే జగన్ హంద్రీ నీవా కాలువ గట్టుపై చర్చకు రావాలని మంత్రి పయ్యావుల కేశవ్ సవాల్ విసిరారు. గురువారం నాడు మల్యాల వద్ద హంద్రీనీవా కాల్వలకు సీఎం చంద్రబాబు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. రాయలసీమ తలరాతను మార్చడానికి అన్న ఎన్టీఆర్ హంద్రీ నీవాకు శ్రీకారం చుట్టారని.. ఆ బాధ్యత చంద్రబాబు పూర్తి చేశారని తెలిపారు. రాయలసీమలో జగన్ పాలెగాళ్ల రాజ్యం తేవాలని చూస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసి అలజడులు సృష్టించాలని చూస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు రాయలసీమలో కరువు, ఫ్యాక్షన్ నిర్మూలించి.. సాగు నీటితో సస్యశ్యామలం చేస్తున్నారన్నారు.ఃఔ ఛానల్ ఫాలో అవ్వండి'సీమ గడ్డ నుంచే జగన్‌ను నేను ప్రశ్నిస్తున్నాను..జగన్ రాయలసీమకు ఏం చేశాడో చెప్పాలి. హంద్రీనీవా కాలువ గట్టుమీద చర్చకు సిద్ధమా' అంటూ ఛాలెంజ్ చేశారు. జగన్ నీచ భాష మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. చంద్రబాబు ఎగిరిపోయే నాయకుడు కాదని.. ఎదిగి పోయే నాయకుడని స్పష్టం చేశారు. ఎవరు ఎగిరిపోతారో.. ఎవరు ఎదిగిపోతారో చరిత్ర చెబుతోందని అన్నారు. తల్లి చెల్లిని పక్కన పెట్టిన వాడు జగన్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్లు జగన్ రాష్ట్రాన్ని చెడగొడితే.. దానిని మొదటి రోజు నుంచి చక్కబెట్టే పనిలో చంద్రబాబు ఉన్నారన్నారు. బనకచర్ల గురించి మాట్లాడిన జగన్.. సీమ ద్రోహిగా మిగిలిపోతున్నారంటూ మంత్రి పయ్యావుల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# ఫ్యాక్షన్ బాధిత కుటుంబానికి మంత్రి లోకేష్ అండ

అమరావతి, జులై 17: ఫ్యాక్షన్ బారిన పడి సర్వం కోల్పోయిన కుటుంబానికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. రాయలసీమలో బోయ నరసింహులు కుటుంబం ఫ్యాక్షన్ భూతానికి బలి అయ్యింది. ప్రత్యర్థుల చేతుల్లో బోయ నరసింహులు సహా



ముగ్గురు కిరాతకంగా హత్యకు గురయ్యారు. ఈ క్రమంలో బోయ నరసింహులు కుటుంబాన్ని మంత్రి లోకేష్.. ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని మాట్లాడారు. కుటుంబానికి అండగా ఉంటానని, అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.కాగా.. రాయలసీమలో ఫ్యాక్షన్ బారిన పడి నష్టపోయిన కుటుంబాలను ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని మాట్లాడారు మంత్రి. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరం నియోజకవర్గం కామిరెడ్డిపల్లికి చెందిన దాసరి నరసింహులు టీడీపీలో మొదటి నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. దీంతో ప్రత్యర్థులు దారి కాచి 2011లో ద్విచక్రవాహనంపై వెళ్తున్న బోయ నరసింహులు సహా అతని కుమారుడు, కుమార్తెను దారుణంగా హత్య చేయడం సంచలనం సృష్టించింది. ఫ్యాక్షన్ బారిన పడి బోయ నరసింహులు కుటుంబం ఎంతో నష్టపోయింది.అప్పట్లో పార్టీ అధినేత చంద్రబాబు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఇప్పుడు మృతుడి కుటుంబ సభ్యులను మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసానికి ఆహ్వానించారు. అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నాటి ఫ్యాక్షన్ హత్యా ఘటనలో రెండు నిలల చిన్నారి మృత్యుంజయుడిగా బయటపడ్డాడు. సదరు బాలుడిని మంత్రి ఆప్యాయంగా పలకరించారు. బాలుడి చదువు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని ఉన్నతస్థాయికి వెళ్లాలని, తాను కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని తమ యోగక్షేమాలు వాకబు చేయడం పట్ల మంత్రి నారా లోకేష్‌కు బోయ నరసింహులు కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణతో గొడవలు పడాల్సిన అవసరం లేదు :సీఎం చంద్రబాబు నాయుడు




---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 17-ఇచ్చిపుచ్చుకునే రీతిలో వ్యవహరిద్దాం.తెలంగాణ.. ఏపీ రెండూ రాష్ట్రాలూ బాగుండాలి .గోదావరి బోర్డు హైదరాబాదులో.. కృష్ణా బోర్డు విజయవాడలో పడుతున్నాం అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు .శ్రీశైలం ప్లంజ్ పూల్ పనులకు మనమే డబ్బులిచ్చి పనులు చేస్తాం.అవసరమైతే గోదావరి నీళ్లు వాడుకోమని తెలంగాణకు చెప్పాను.. నదుల అనుసంధానానికి సహకరించమని కోరాను.రాయలసీమకు ప్రతి ఎకరాకు నీళ్లివ్వాలి.. కనీసం రెండు మెట్ట పంటలు వేసుకునేలా నీటి సౌకర్యం కల్పించాలి. ఇదే నా లక్ష్యం.వేదావతిని పూర్తి చేసి ఆలూరు, ఆదోని, మంత్రాలయం నియోజకవర్గాలకు ఉపయోగపడుతుంది. పనులు పూర్తి చేస్తాం. ఘోరకల్లు మరమ్మతులు కూడా 96 కోట్లతో పనులు ప్రారంభిస్తాంఅలగనూరు బండ్ 2021 దిగిపోతే ఆ ప్రభుత్వం ఏమీ చేయలేదు...రూ.36 కోట్లు మంజూరు చేసి పూర్తి చేస్తాం.ఇక్కడి నుంచి చిత్తూరుకు నీళ్లు వెళ్లాలి. అడవిపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి నీవా బ్రాంచ్ కెనాల్‌కు నీళ్లు తీసుకెళ్తాంఅ పనులు కూడా చేపడతాం. ఈ ఏడాది ఏ విధంగా కుప్పంకు నీళ్లు వెళ్తున్నాయో...వచ్చే ఏడాది చిత్తూరుకు నీళ్లు అందిస్తాం అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

# తెలంగాణలో నాలుగు రోజులు భారీ వర్షాలు..

### హెచ్చరించిన ఐఎండీ



హైదరాబాద్, రాగల నాలుగురోజులు తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. గురువారం ఆసిఫాబాద్, మంచిర్యాల, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, మహబూబాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మిగతా చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని పేర్కొంది. శుక్రవారం నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, భువనగిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వానలు పడే సూచనలున్నాయని చెప్పింది.శనివారం వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని.. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట,హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# సంపాదకీయం

శుక్రవారం 18-07-2025

## ప్రతి ఒక్కరిపై 11 లక్షల అప్పు

ప్రపంచంలో ఎంత అప్పు ఉందో తెలుసా..? అది ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ పంచితే దాదాపు రూ. 11 లక్షల ఉంటుంది. ఒక నివేదిక ప్రకారం, ప్రపంచం మొత్తం అప్పు 102 ట్రిలియన్ డాలర్లు అంటే రూ. 8,67,53,95,80,00,00,001. ప్రపంచ జనాభా 8.2 బిలియన్లు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన అమెరికా అత్యధిక రుణాన్ని కలిగి ఉంది. కాగా, చైనా, జపాన్, యూరోపియన్ దేశాలు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. ఈ జాబితాలో భారత్ 7వ స్థానంలో ఉంది. దీని మీద 3 ట్రిలియన్ డాలర్ల అప్పు ఉంది. ఇది మొత్తం ఉ ఆఖ కంటే తక్కువగా ఉండవచ్చు. కానీ భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌కి ఈ రుణం కూడా చాలా ఎక్కువగా ఉంటుంది. ప్రపంచం, దేశాల రుణాలకు సంబంధించి ఈ నివేదికలో ఎలాంటి గణాంకాలు ఉన్నాయో చూద్దాం. భారతదేశం గత దశాబ్దకాలంలో అనేక ఆర్థిక సంస్కరణలు, సామాజిక పథకాలు, రాజకీయ మార్పులను చవిచూసింది. కేంద్రంలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశ ఆర్థికవృద్ధి, ఉపాధి కల్పన, సామాజిక సంక్షేమం వంటి అంశాలపై ఎన్నో వాగ్దానాలు చేసింది. అయితే, ఇటీవలి ఆర్థిక నివేదికలు, సామాజిక వాస్తవాలు సామాన్య పౌరుడి జీవితంలో పెరిగిన అప్పుల భారాన్ని, ఆర్థిక సంక్షోభాన్ని స్పష్టంగా వెల్లడిస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఇటీవల విడుదల చేసిన ఫైనాన్షియల్ స్టెబిలిటీ రిపోర్ట్–2025 ప్రకారం, దేశంలోని ప్రతి పౌరుడిపై సగటున రూ. 4.8 లక్షల అప్పు ఉంది. ఇది గత రెండేళ్లలో రూ. 90,000 మేర పెరిగింది. ఈ గణాంకాలు సామాన్యుడి జీవన పరిస్థితులు ఎంత దిగజారాయో చాటుతున్నాయి. ఆర్‌బిఐ నివేదిక ప్రకారం, 2023 మార్చిలో ఒక్కో పౌరుడిపై అప్పు రూ. 3.9 లక్షలుగా ఉండగా, 2025 మార్చి నాటికి ఇది రూ. 4.8 లక్షలకు చేరింది. ఈ రూ. 90,000 పెరుగుదల సామాన్యుడి ఆర్థిక ఒత్తిడిని సూచిస్తుంది. దేశ జిడిపిలో అప్పుల వాటా 41.9 శాతంగా ఉంది. ఇందులో గృహ రుణాలు 29 శాతం. క్రెడిట్ కార్డులు, వ్యక్తిగత రుణాలు, మొబైల్ ఇఎంఐలు 54.9 శాతం వాటాను కలిగి ఉన్నాయి. మరో ఆందోళనకర అంశం ఏమిటంటే, లోన్–టు–వాల్యూ (ఎల్‌టివి) రేషియో 70 శాతానికి పైగా ఉండటం. ఇది రుణాల రికవరీని కష్టతరం చేస్తుంది. అంతేకాక, 25 శాతం రిటైల్ రుణాలు సురక్షితం కానివిగా గుర్తించారు. ఇది ఆర్థిక వ్యవస్థలో అస్థిరతను సూచిస్తుంది. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం, దేశంలో సగటు తలసరి ఆదాయం రూ. 2.16 లక్షలు మాత్రమే. అంటే, సామాన్యుడి అప్పు అతని ఆదాయం కంటే రెండింతలకు పైగా ఉంది. ఈ అసమతుల్యత సామాన్య పౌరుడు తన రోజువారీ జీవన అవసరాల కోసం అప్పులపై ఆధారపడుతున్నాడని స్పష్టం చేస్తుంది. ఆర్‌బిఐ గణాంకాలు చెప్పేది ఏమిటంటే 55% అప్పులు, ఆస్తుల సృష్టికి కాకుండా, కేవలం జీవన ఖర్చుల కోసమే తీసుకోబడుతున్నాయి. క్రెడిట్ కార్డుల వాడకం, వ్యక్తిగత రుణాలు, ఇఎంఐలు ఈ ధోరణికి ప్రధాన కారణాలుగా ఉన్నాయి. సామాన్యుడు అప్పుల ఊబిలో కూరుకుపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. మొదటిది, నిత్యావసర వస్తువుల ధరలు గత 11 ఏళ్లలో దాదాపు 300 శాతం పెరిగాయి. ఆహారం, ఇంధనం, గృహ ఖర్చులు, విద్య, వైద్యం వంటి అంశాలు సామాన్యుడికి భారంగా మారాయి. రెండవది, ద్రవ్యోల్బణం పెరిగినా, వేతనాలు దానికి అనుగుణంగా పెరగలేదు. చాలీచాలని జీతాలతో కుటుంబ ఖర్చులను భరించలేక, ప్రజలు అప్పులపై ఆధారపడుతున్నారు. మూడవది, నైపుణ్యానికి తగిన ఉపాధి అవకాశాలు తగ్గాయి. యువతలో నిరుద్యోగం రేటు గత కొన్నేళ్లలో గణనీయంగా పెరిగింది, ఇది ఆర్థిక అస్థిరతకు దారితీస్తోంది. ఈ పరిస్థితుల్లో, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొన్ని పథకాలు– ఉదాహరణకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పిఎంఎవై), ఆయుష్మాన్ భారత్– పేదలకు సహాయం చేసే లక్ష్యంతో రూపొందించబడ్డాయి. అయితే, ఈ పథకాలు అమలులో లోపాలు, అవగాహన లేమి లేదా అర్హత సమస్యల వల్ల సామాన్యుడికి పూర్తి ప్రయోజనం చేకూరడం లేదుపిఎంఎవై కింద గృహ రుణాలపై సబ్సిడీలు అందుతున్నప్పటికీ అర్హత నిబంధనలు, దరఖాస్తు ప్రక్రియలు సంక్లిష్టంగా ఉండటం వల్ల చాలా మంది ఈ ప్రయోజనాలను పొందలేకపోతున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ వంటి విమర్శకులు, మోడీ ప్రభుత్వం గత 11 ఏళ్లలో సామాన్యుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో విఫలమైందని ఆరోపిస్తున్నారు. అచ్చేదిన్ నినాదంతో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తామని వాగ్దానం చేసిన ప్రభుత్వం, వాస్తవానికి ప్రజలను అప్పుల ఊబిలోకి నెట్టిందని వాదిస్తున్నారు. ఒక వైపు సామాన్యులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటే, ప్రభుత్వానికి సన్నిహిత వ్యాపార వేత్తలు మాత్రం అపార సంపదను సృష్టించుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. ఉదాహరణకు, ఉదాహరణకు, ఐటి హార్డ్‌వేర్, బయో టెక్నాలజీ రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు, ప్రోత్సాహకాలు అందిస్తున్నప్పటికీ ఈ ప్రయోజనాలు ప్రధానంగా కార్పొరేట్ రంగానికే చేకూరుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆర్థిక సంక్షోభాన్ని తగ్గించడానికి, ప్రభుత్వం కొన్ని కీలక చర్యలు తీసుకోవాలి. మొదట ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాలి. నిత్యావసర వస్తువుల ధరలను స్థిరీకరించడం అత్యవసరం. రెండవది, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పన కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలి. మూడవది, రుణాల విషయంలో పారదర్శకత, సురక్షిత రుణవిధానాలను అమలు చేయాలి. అంతేకాక సామాన్యులకు విద్య, వైద్యం, గృహసౌకర్యాలు అందించే పథకాలు సులభతరం చేయాలి. తద్వారా వారు అప్పులపై ఆధారపడకుండా ఉండగలరు. మోడీ పాలనలో దేశం కొన్ని రంగాల్లో పురోగతి సాధించినప్పటికీ, సామాన్యుడి జీవనపరిస్థితులు మాత్రం ఆశాజనకంగా లేవు. పెరిగిన అప్పుల కొరత వంటివి పేద, మధ్యతరగతి ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఆర్థిక స్థిరత్వం, సామాజిక సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే సామాన్యుడి జీవితం మరింత కష్టాల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉంది.

## రైతులు ఆయిల్ ఫాం సాగు వైపు మొగ్గు చూపాలి

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హుస్నాబాద్ జూలై 17, పొన్నం ప్రభాకర్ మీ శాసన సభ్యులు కావడం మీ అదృష్టం. నిరంతరం హుస్నాబాద్ కోసమే పరితపిస్తుంటారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కితాబునిచ్చారు. గురువారం నాడు బస్వాపూర్ లో మోగా అయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. ఎన్నికల్లో ,రాజకీయాల్లో అభివృద్ధి కోసం అందరినీ కలుకుపోతుంటారు. రైతులు ఆయిల్ ఫాం సాగు వైపు మొగ్గు చూపాలి. ఈరోజు మెగా ఆయిల్ ఫాం మొక్కలు నాటుతున్నారు.. ఇందులో రేపే ఆదాయం వచ్చే అంతర పంటలు వేయాలని అన్నారు. ఆయిల్ ఫాం



సాగు పై మా దగ్గరకు రైతులు రండి.. అవగాహన పెంచుకోండి. ఖమ్మం తరువాత అత్యధిక ఆయిల్ ఫాం సాగు సిద్దిపేట జిల్లాలోనే జరుగుతుంది. ప్రజా పాలన ప్రభుత్వంలో 12 లక్షల ఎకరాల ఆయిల్ ఫాం సాగు లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆగస్టు 15 తేదీలోపు ముఖ్యమంత్రి గారిచేత నర్మేట లో ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ ప్రారంభిస్తాం . ఆయిల్ ఫాం సాగు చేస్తున్న వారికి మీ తోట కి ఫ్యాక్టరీ కి ఎంత దూరం ఉందో కిలోమీటర్ ప్రాతిపదికన కిరాయి కూడా ప్రభుత్వమే ఇస్తుంది.. సన్న వడ్ల కి 500 బోనస్ ఇస్తున్నాం.. వరి కి ఏ ఇబ్బంది లేదని అనుకుంటాం కానీ రాళ్ళ వర్షం పడగానే పంట మొత్తం దెబ్బతింది. ఆయిల్ ఫాం సాగు తో అలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. మా ప్రభుత్వం వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తుంది. వర్షాలు లేకున్నా,ఎండలు ఎక్కువగా ఉన్న ఆయిల్ ఫామ్ పంటలకు ఇబ్బందులు ఉండవు. ఒక ఎకరం వరి పొలానికి ఇచ్చే నీరు.. 5 ఎకరాల ఫామ్ ఆయిల్ సాగు చేయవచ్చు. ఆయిల్ ఫామ్ తో మంచి ఆదాయం వస్తుంది. ఆయిల్ ఫామ్ పంటలతో తెలంగాణ పచ్చబడాలి.. విద్యుత్ నీరు ఆదా అవుతుంది. బయట దేశాల నుండి వచ్చే ఆయిల్ మీద సుంకం తగ్గించారు.. దాని వల్ల 2 వేల రూపాయలు మనకి ఆదాయం తగ్గింది. దక్షిణ భారత మంత్రులను తీసుకొని ప్రధాని దగ్గరకు వెళ్తున్న. 25 వేల రూపాయలు క్వింటాలుకు ఇవ్వండి దేశానికి సరిపడ ఫామ్ ఆయిల్ ఇస్తాం అని చెప్తున్న. రిఫైన్డ్ ఫ్యాక్టరీ కూడా ఇక్కడే పెడతాం. తెలంగాణ మొత్తానికి హుస్నాబాద్ ఆయిల్ ఫామ్ గుండెకాయ . రాష్ట్రంలో ఎక్కడి నుండి అయినా ఇక్కడికి ఆయిల్ ఫామ్ తీసుకురావచ్చు. దానివల్ల ఉద్యోగాలు కూడా పెరుగుతాయని అన్నారు.

## డిజె సాంప్రదాయానికి స్వస్తి చెప్పి శబ్దకాలుష్యాన్ని నివారిద్దాం

**జిల్లా ఎస్పీ: రావుల గిరిధర్**

**సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవాలు నిర్వహించుకోవాలి**

**- వనపర్తి జిల్లాలో గణేష్ ఉత్సవాల ఊరేగింపుల్లో, డీజే నిషేధం**

**- కవులు,గాయకులు, కళాకారులను అభినందించిన ఎస్పీ.**

**-వనపర్తి జిల్లాలోని గణేష్ మండప నిర్వహణకు డీజే యజమానులకు అవగాహన నిర్వహించిన ఎస్పీ:ప్రజలు**

హైదరాబాద్, జూలై 17, డిజె సౌండ్ సిస్టమ్ సాంప్రదాయానికి స్వస్తి పలకాలనిచిన్నపిల్లలు, వృద్ధులు, గుండె జబ్బు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ శబ్దాలతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధిస్తున్నామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. వనపర్తి జులై –16: బుధవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో సమావేశ భవనంలో జిల్లాలోని గణేష్ మండపాల నిర్వాహకులకు, డీజే యజమానులు, నిర్వాహకులకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్× జానపద కళాకారులు, చెక్కభజన మండలి, సాంస్కృతిక కళా మండలి, భజన మండలి వివిధ కళాకారులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి గణేష్ మండపాలు నిర్వాహకులకు ముత్యాలు ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ... అధిక శబ్ద తీవ్రత గల డిజె శబ్ద కాలుష్యాన్ని ఉత్సవాలు, శుభకార్యాలు, ర్యాలీలో ఉపయోగించడం వల్ల అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అందరికీ తెలుసనీ ఎస్పీ పేర్కొన్నారు. ముఖ్యంగా యువకులు ఈ డీజే సంపదాయానికి అలవాటు పడి తప్పతాగి విచ్చలవిడిగా చిందులు వేయడం ఒక ఫ్యాషన్ గా మారిందని ఆయన వివరించారు. సాంప్రదాయ బద్ధంగా జరగాల్సిన గణేష్ ఉత్సవాలలో డీజే సౌండ్ సిస్టమ్ ను ఏర్పాటు చేయడం ఆనవాయితీగా మారిందని ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. డీజేల నుంచి అధిక డెసిబెల్స్ తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా హృద్రోగులకు గుండెపోటు, ఇతర హృదయ సంబంధ ఇబ్బందులు వచ్చే ప్రమాదాలు ఉండడంతో పాటు చిన్నపిల్లలకు శాశ్వత వినికిడి సంబంధ సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నట్టు పలు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. అంతే కాక సామాన్య ప్రజలు, ముఖ్యంగా వృద్ధుల ఆరోగ్యం దెబ్బతింటుందనే కారణంతో ఇకపై వనపర్తి జిల్లా పరిధిలో గణేష్ ఉత్సవాలలో డిజే సౌండ్ మిక్సర్లు, యాంప్లిఫయర్ మరియు బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేధిస్తూ జిల్లా ఎస్పీ కీలక నిర్ణయం తీసుకున్నారు. సాంప్రదాయ బద్ధంగా శబ్ద శబ్ద కాలుష్యాన్ని నివారించడానికి జిల్లాలోని గణేష్ మండపాల నిర్వాహకులు మరియు ప్రజలు ప్రజాప్రతినిధులు షేర్ బ్యాండ్, సన్నాయి, డిల్లెం బల్లెం, కోలాటం, చెక్కభజన, పండరి భజన, ముత్య ప్రదర్శనలతో ఉత్సవాలు జరుపుకుంటూ శబ్దకాలుష్యాన్ని నివారిస్తూ దేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడడంలో అందరూ భాగస్వాములు కావాలని పండుగలు సంప్రదాయంగా జరుపుకునే విధంగా ప్రతి ఒక్కరు సహకరిస్తూ రాష్ట్రంలోని వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ కోరారు. ఈ డీజేల నుంచి అధిక డెసిబెల్స్ తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే, ప్రభుత్వ అనుమతులను ఉల్లంఘిస్తే (ఃబొ ) 223, 280, 292, 293, 324, ఃబొ 152, పర్యావరణ పరిరక్షణ చట్టం సెక్షన్ 15 కింద కేసులు నమోదు చేస్తామని ఎస్పీ వెల్లడించారు. ఈ నిషేదిత ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే ఐదేళ్లు జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. అదేవిధంగా మీసాల రాము కళాకారుడు రాసిన “కలియుగం కలికాలం ఏమాయనో” అనే పాట సీడీని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కవులకు, కళాకారులను ఎస్పీ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిఅర్బీ డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, వనపర్తి సీఐ, కృష్ణ, ఆత్మకూరు సిఐ, కవులు కళాకారులు, మీసాల రాములు, సవారయ్య, పాండురంగయ్య,ఉందేకోటి కృష్ణ, గంధం నాగరాజు, శ్యామల, ప్రసన్న రాణి, శ్రీదేవి, జిల్లాలోని గణేష్ మండపాల నిర్వాహకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పారదర్శకత పాటించాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి



దామరచర్ల, జూలై 17 : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జిల్లా స్థాయి మొదలుకుని గ్రామస్థాయి వరకు అధికారులు, సిబ్బంది పారదర్శకత పాటించాలని, ఎలాంటి విమర్శలు, ఆరోపణలకు తావు లేకుండా చూసుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం దామరచర్ల ఎంపీడీఓ కార్యాలయాన్ని ఆవె ఆకస్మికంగా సందర్శించారు. ఎంపీడీఓ, తాసిల్దార్, మండల ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్షించారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకునేలా చూడాలన్నారు. ఇండ్లు నిర్మించుకున్న వారికి నిబంధనల మేరకు వివిధ స్థాయిల్లో చెల్లింపులు చేయాలని, ఇళ్ల నిర్మాణంలో విమర్శలు, ఆరోపణలకు ఆస్కారం ఇవ్వవద్దని చెప్పారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. నిబంధనలకు లోబడి ఇల్లు నిర్మించుకున్న వారికి మాత్రమే బిల్లుల చెల్లింపు జరుగుతుందన్నారు. ఈ విషయంలో లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, మండల ప్రత్యేక అధికారి, డీసీఓ పత్యా నాయక్, తాసిల్దార్ జావహర్‌లాల్ పాల్గొన్నారు.

## ఉక్రెయిన్ నూతన ప్రధానిగా యూలియా స్విరైదెకో నియామకం



న్యూఢిల్లీ: ఉక్రెయిన్ నూతన ప్రధాన మంత్రి గా యూలియా స్విరైదెకో నియమితులయ్యారు. అంతకు ముందు ప్రధానిగా ఉన్న డెనిస్ ష్మిహాల్ మంగళవారం తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. మార్చి 4, 2020న ప్రధాని బాధ్యతలు స్వీకరించిన డెనిస్ దాదాపు ఐదేళ్లకు పైగానే ఆ పదవిలో కొనసాగారు. అయితే, అధ్యక్షుడు జెలెన్ స్కీ (జివశ్రీవనిబసఎఎ) ప్రభుత్వంలో గణనీయమైన భారీ పునర్వ్యవస్థీకరణ చేపడుతున్నారు. ఇందులో భాగంగానే డెనిస్ ప్రధాని పదవికి రాజీనామా చేసినట్లు తెలిసింది. ఆయన తన రాజీనామా లేఖను అధ్యక్షుడికి పంపారు. ఆయన రాజీనామాతో ప్రస్తుతం ఉక్రెయిన్ ఉప ప్రధానిగా, మహిళా ఆర్థికమంత్రిగా ఉన్న యూలియా స్విరైదెకోను ప్రధానిగా జెలెన్‌స్కీ ప్రతిపాదించారు. ఇప్పుడు ఆమెను అధికారికంగా ప్రకటించారు. యూలియా.. జెలెన్‌స్కీకి సన్నిహితురాలు. సుదీర్ఘకాలం నుంచి మంచి మిత్రురాలు కూడా. ఆమె అమెరికా, ఉక్రెయిన్ ఖనిజ ఒప్పందం చర్చల్లో కీలకపాత్ర పోషించారు. అంతేకాదు పశ్చిమ దేశాల మిత్రులతో జరిగిన పలు ఉన్నతస్థాయి చర్చల్లోనూ ఈమె చురుగ్గా వ్యవహరించారు.

## యూపీ నుంచి హైదరాబాద్‌కు బాల కార్మికులు..

### 8 మందిని రక్షించిన కాచిగూడ రైల్వే పోలీసులు



కాచిగూడ, జూలై 17: బాల కార్మిక వ్యవస్థ రూపుమాపడమే లక్ష్యంగా ముస్కాన్ ఆపరేషన్ పనిచేస్తుందని కాచిగూడ రైల్వే ఇన్ స్పెక్టర్ ఎల్లప్ప తెలిపారు. బాలలను చేరదీసి వారి భవిష్యత్తు అంధకారం కాకుండా బాధ్యతగా కృషి చేస్తుందని అన్నారు. ముస్కాన్ ఆపరేషన్‌లో భాగంగా కాచిగూడ రైల్వే స్టేషన్‌లో గురువారం 8 మంది బాలలను చేరదీసి, ఆశ్రిత స్వచ్ఛంద సంస్థకు అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే.. వివరాల్లోకి వెళ్తే.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆర్కేశ్‌కుమార్ (22), పప్పు ఖాన్(25), గులాం హుస్సేన్ (22), అభిమన్యు సహాని(21) ఒక ముఠాగా ఏర్పడి యూపీ నుంచి బాలురను తీసుకొచ్చి హైదరాబాద్‌లో వివిధ పనుల్లో కుదుర్చుతున్నారు. ఈ క్రమంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన కృష్ణ పవన్(15), ఆకాశ్(15), విక్కీ (11), దీపక్ గౌతమ్(14), సాహిద్(16), లాజర్(14), ఉదయ్ ధాన్(15), అజయ్ (17) బాలురను గోరఖ్‌పూర్–యశ్వంత్‌పూర్ రైలులో కాచిగూడ రైల్వే స్టేషన్‌కు తీసుకొచ్చారు. అయితే బాలుర అక్రమ రవాణాను గుర్తించిన ముస్కాన్ ఆపరేషన్ ప్రతినిధులు గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. బాధిత బాలురను సికింద్రాబాద్ మోండా మార్కెట్‌లోని ఆశ్రిత ఓపెన్ షెల్టర్ స్వచ్ఛంద సంస్థకు అప్పగించారు. బాల కార్మికులతో పనిచేయించడానికి యూపీ నుంచి తీసుకొచ్చిన నలుగుర్ని కాచిగూడ రైల్వే పోలీసులు అరెస్టు చేసి, వారిపై కేసు నమోదు చేశారు.

## సీడ్ పత్తి రైతులకు న్యాయం చేయాలి..

### జోగులాంబ కలెక్టరేట్ ఎదుట కర్షకుల ధర్నా



జోగులాంబ, గద్వాల : సుమారు నాలుగు దశాబ్దాలుగా నడిగడ్డలో రైతులు పత్తి సీడ్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. రైతులకు విత్తనాలు ఇచ్చిన కంపెనీలుసీడ్ అర్గనైజర్లు కోట్లరూపాయలకు పడగలెత్తారు. కానీ రైతులు మాత్రం పత్తి చేనుకు వాడే మందులు తాగి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కారణం రైతులను విత్తన కంపెనీలు, ఆర్గనైజర్లు కలిసి నిలువు దోపిడి చేస్తున్నారు. ఈ తంతు గత 40 ఏళ్లుగా కొనసాగుతున్నది. వీరి దోపిడీ ఈ మధ్య మరీ ఎక్కువయింది. రైతులతో కంపెనీలు విత్తనాలు ఇచ్చే సమయంలో చేసుకున్న అగ్రిమెంటును పక్కనపెట్టి పండిన పంటలో 2క్వింటాలు మాత్రమే కొంటామని చెబుతున్నారు. రైతులు పంట వేసి ఇప్పటికే రెండనెలలైంది. మధ్యలో కంపెనీలు మాట మార్చి మోసం చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీడ్ పత్తి కంపెనీ దోపిడికి నిరసనగా గురువారం జోగులాంబ కలెక్టరేట్ ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీతోపాటు పాలమూరు అధ్యయన వేదిక, నడిగడ్డ హక్కుల పోరాట సమితి, బీజేపీ, సీపీఎం పార్టీలు ఈ ధర్నాకు మద్దతు తెలిపాయి. రైతులతో సీడ్ కంపెనీలు చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం ధర ఇచ్చి మొత్తం పంటను కొనేటట్లు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ధర్నాకు మద్దతు ప్రకటించిన నేతలు డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరగకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# బొత్స కుటుంబంలో చీలిక ..

విజయనగరం, జూలై 17, బొత్స కుటుంబంలో చీలిక వచ్చిందా? ఆధిపత్య పోరు ప్రారంభం అయ్యిందా? వచ్చే ఎన్నికల్లో తలో దారిన వెళ్ళనున్నారా? విజయనగరం పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. ఆ కుటుంబానికి చెందిన ఓ నేత రాజకీయ చిరకాల ప్రత్యర్థిని ప్రశంసించడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల గోవా గవర్నర్గా సీనియర్ నేత పూసపాటి అశోక్ గజపతిరాజు నియమితులైన సంగతి తెలిసిందే. ఆయన నియామకంతో టిడిపి కూటమి శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి. సీనియారిటీతోపాటు సిన్సియారిటీకి సరైన గౌరవం దక్కిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అశోక్ గజపతిరాజుకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అయితే అనూహ్యంగా తన చిరకాల ప్రత్యర్థి అయిన బొత్స కుటుంబం నుంచి ఓ మాజీ ఎమ్మెల్యే అశోక్ గజపతి రాజుకు అభినందనలు తెలపడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుందివిజయనగరం జిల్లాలో) బొత్స కుటుంబానిది ఒక హవా. కాంగ్రెస్ హయాంలో పెనుమత్స సాంబశివరాజు ఒక వెలుగు వెలిగారు. ఆయన శిష్యరికంలో పనిచేశారు బొత్స. కానీ తనకున్న సామాజిక, కుటుంబ బలంతో ఒక రాష్ట్రస్థాయి నేతగా ఎదిగారు. ఉత్తరాంధ్రలో తనకంటూ ఒక మార్క్ చూపించారు. విజయనగరం జిల్లాలో అశోక్ గజపతిరాజుకు ధీటుగా రాజకీయాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు మొన్నటి వైసిపి ప్రభుత్వం లో ఒక వెలుగు వెలిగారు. తాను చీపురుపల్లి నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ మంత్రి పదవి చేపట్టేవారు. సోదరుడు అప్పల నరసయ్య గజపతినగరం నియోజకవర్గంలో నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. మరో సమీప బంధువు బడ్డు కొండ అప్పలనాయుడు నెల్లిమర్ల శాసనసభ్యుడిగా ఉండేవారు. స్వయానా మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు జిల్లా పరిషత్ చైర్మన్గా ఇప్పటికీ కొనసాగుతున్నారు. అయితే మొన్నటి ఎన్నికల్లో బొత్స తో పాటు ఆయన కుటుంబ సభ్యులంతా ఓడిపోయారు. ప్రస్తుతం బొత్స విశాఖ జిల్లా నుంచి స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉన్నారు. పైగా శాసనమండలిలో విపక్ష నేతగా కొనసాగుతున్నారు.విజయనగరం జిల్లాలో పూసపాటి అశోక్ గజపతి రాజుతో బొత్స కుటుంబానికి దశాబ్దాలుగా వైరం నడుస్తోంది. అయితే ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారు అశోక్ గజపతిరాజు. ఈ క్రమంలో అశోక్ ను గోవా గవర్నర్ గా నియమిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఇప్పుడు అశోక్ గజపతి రాజును నెల్లిమర్ల మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఆకాశానికి ఎత్తేశారు. రాజకీయాలకే వన్నెతెచ్చిన నాయకుడు అశోక్ గజపతి రాజు అని కొనియాడారు. అటువంటి నేత జిల్లా వాసి కావడం గర్వకారణంగా చెప్పుకొచ్చారు. అయితే బొత్స కుటుంబ వ్యక్తి ఇప్పుడు రాజకీయ ప్రత్యర్థిని ప్రశంసించడం జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. గత కొద్దిరోజులుగా బడ్డు కొండ అప్పలనాయుడుకు బొత్స కుటుంబంతో విభేదాలు ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే అప్పలనాయుడు అశోక్ గజపతి రాజును ప్రశంసించడం చర్చకు దారితీస్తోంది. రకరకాల రచ్చకు కారణం అవుతోంది.నెల్లిమర్ల ఇన్చార్జిగా బడ్డుకొండ అప్పలనాయుడు ను తప్పిస్తారని ప్రచారం నడుస్తోంది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఆయన టిడిపిలో చేరుతారని కూడా టాక్ నడిచింది. నెల్లిమర్ల నియోజకవర్గంలో బొత్స సోదరుడు వేలు పెట్టడం వెనుక పెద్ద స్కెచ్ ఉందన్నది అప్పలనాయుడు లో ఉన్న అనుమానం. అయితే అప్పలనాయుడు జిల్లా పరిషత్ చైర్మన్, బొత్స మేనల్లుడు అయిన మజ్జి శ్రీనివాసరావుకు స్వయాన బావ. అయితే ఇటీవల కుటుంబంలో తలెత్తిన విభేదాలతో బడ్డుకొండ తీవ్ర మనస్తాపంతో ఉన్నట్లు ప్రచారం జరిగింది. అందుకే బొత్స ప్రత్యర్థిని ఆకాశానికి ఎత్తినట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# జగన్ ఆ ప్రస్తావన తేకపోవడానికి కారణం ఏమై ఉంటుంది చెప్మా?

విజయవాడ, జూలై 17, వైసీపీ అధినేత వైఎస్ జగన్ దాదాపు రెండు గంటల పాటు మీడియా సమావేశం పెట్టారు. అందులో అన్ని అంశాలను ప్రస్తావించారు. అన్నివర్గాల ప్రజలకు తాము అండగా ఉంటున్నామని చెప్పారు. కానీ ఒక్క విషయంలో మాత్రం ఆయన స్పందించలేదు. అదే ఇప్పుడు రాజకీయంగానూ, రాజధాని అమరావతిలోనూ హాట్ టాపిక్ గా మారింది. జగన్ మైండ్ సెట్ మారినట్లుందని సోషల్ మీడియాలో సెటైర్లు వినిపిస్తున్నాయి. అనేక అంశాలను ప్రస్తావించిన జగన్ రాజధాని రైతుల విషయాన్ని మాత్రం పూర్తిగా పక్కన పెట్టేశారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మరో ఇరవై వేల ఎకరాల ల్యాండ్ పూలింగ్ ద్వారా భూ సమీకరణకు నిర్ణయించిన నేపథ్యంలో జగన్ ఆ ప్రస్తావన లేకుండా సమావేశాన్ని ముగించారు. మిర్చి, పొగాకు, మామిడి రైతుల సమస్యలను ప్రస్తావించారు. కరేడు లో భూ సేకరణపై కూడా జగన్ మండిపడ్డారు. మూడు పంటలు పండే భూమిని ఎలా సేకరిస్తున్నారని ప్రశ్నించారు. కరేడు రైతులు తనను కలిశారని, వారికి అండగా వైసీపీ నిలబడుతుందని మీడియా సమావేశంలో చెప్పారు. కానీ రాజధాని రైతులు రెండో విడత భూ సమీకరణకు అంగీకరించకపోయినా వారి గురించి మాట్లాడకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాజధాని రైతుల పై ఆగ్రహంతోనే జగన్ వారికి మద్దతుగా మాట్లాడలేదా? లేక జగన్ తన మైండ్ సెట్ ను మార్చుకున్నారా? అన్న చర్చ జరుగుతుంది. అనేక సమస్యలపై పోరాటానికి సిద్ధమని ప్రకటించిన జగన్ రాజధాని భూముల ప్రస్తావన మాత్రం తేలేదు. గతంలో అసెంబ్లీ సమావేశంలోనే రాజధాని నిర్మాణానికి ముప్ఫయి వేల ఎకరాల భూములు అవసరమా? అని ప్రశ్నించిన జగన్ ఇప్పుడు మరో ఇరవై వేల ఎకరాలు సమీకరించడానికి ప్రభుత్వం సిద్ధమయినా ఎందుకు ప్రశ్నించలేదన్న దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తానే అంతకు ముందు అవసరమైతే మరిన్ని భూములు సేకరించాలని తాను అన్నమాటలు జగన్ కు గుర్తుకు వచ్చి ఉండవచ్చని కొందరు నెట్టింట నిలదీస్తున్నారు. అయితే ప్రభుత్వం రెండో విడత ల్యాండ్ పూలింగ్ ద్వారా భూ సమీకరణ విషయంలో కొంత వెనక్కు తగ్గినట్లు ప్రచారం జరుగుతున్నా అది తాత్కాలికమేనని, ఖచ్చితంగా భూ సమీకరణ మరో ముప్ఫయి వేల ఎకరాలను సేకరిస్తామని అధికారులు చెబుతున్నారు. . గత ఎన్నికల్లో వైసీపీ అధినేత జగన్ మూడు రాజధానుల అంశంతో జనం ముందుకు వెళ్లి బోల్తాపడ్డారు. మూడు రాజధానుల ప్రతిపాదనను మూడు ప్రాంతాల్లో జనం అంగీకరించలేదని 2024 ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పాయి. దీంతో గత కొన్నాళ్ల నుంచి మూడు రాజధానుల అంశం జగన్ నోటి వెంట నుంచి రావడం లేదు. పైగా ఇటీవల ఆయన గుంటూరు – విజయవాడను కలుపుతూ రాజధాని నిర్మాణం చేపడితే బాగుండేదని కూడా అభిప్రాయపడ్డారంటే ఆ ప్రతిపాదనను విరమించుకున్నట్లే కనపడుతుందంటున్నారు. అందుకే జగన్ రాజధాని అమరావతి విషయంలో జరిగే విషయాలను కొంతకాలం పరిశీలించిన తర్వాత మాత్రమే రెస్పాండ్ కావాలని భావిస్తున్నట్లుంది. అందుకే రెండు గంటల పాటు జరిగిన మీడియా సమావేశంలో రాజధాని అమరావతి పేరు కూడా తేకుండా జగన్ జాగ్రత్త పడ్డారంటున్నారు.వడ్డీతో చెల్లిస్తాంచంద్రబాబు నాయుడుకు, అధికారులకు వైసీపీ అధినేత వార్నింగ్ ఇచ్చారు. వచ్చేది తమ ప్రభుత్వమేనని, వస్తే వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. జగన్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ ప్రభుత్వం బెదిరింపులకు ఎవరూ భయపడే వారు లేరన్నారు. కేసులకు భయపడి ప్రశ్నించడం మానుకుంటామంటే అది మీ అవివేకమే అవుతుందని అన్నారు ఎన్ని కేసులు పెడితే అంత ఖచ్చితంగా ఇంకా పెద్ద గొంతుకతో ప్రశ్నిస్తూనే ఉంటామని జగన్ అన్నారు. ఇప్పుడు వేధించిన అధికారులను ప్రతి ఒక్కరినీ గుర్తుపెట్టుకుంటామని, వారు ఎక్కడ ఉన్నా పట్టి తీసుకు వచ్చి చట్టప్రకారం శిక్షించడం ఖాయమని జగన్ అన్నారు. ఈసారివచ్చేది తమ ప్రభుత్వమేనన్న విషయాన్ని అధికారులు గుర్తుంచుకుని, న్యాయపరంగా వ్యవహరించాలని జగన్ అన్నారు. దెబ్బతిన్న వాళ్లు రేపు తన మాట వినరని, అప్పుడు పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవాలని, అది మీ ఊహాకే వదిలేస్తున్నానని అన్నారు

# అమరావతికి మైక్రోసాఫ్ట్...

విజయవాడ, జూలై 17, ఏపీకి గుడ్ న్యూస్. మరో దిగ్గజ పరిశ్రమ ఏపీకి రానుంది. ప్రపంచ ప్రఖ్యాత సంస్థ మైక్రోసాఫ్ట్ అమరావతి క్వాంటం వ్యాలీకి వస్తోంది. ఈ మేరకు ఆ సంస్థ పసరత్తు ప్రారంభించింది. క్వాంటం కంప్యూటర్ తీసుకురానుంది. ఇందుకు సంబంధించి అధికారులతో చర్చలు కూడా జరిగాయి. త్వరలో ఏపీ ప్రభుత్వం, మైక్రోసాఫ్ట్ మధ్య ఎంవోయూ కుదరనుంది. ఇప్పటికే ఐబీఎం 156 క్యూబిట్ల సామర్థ్యంతో క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ఇప్పుడు ఐబీఎం బాటలోనే మైక్రోసాఫ్ట్ నడవనుంది. ఐబీఎం సంస్థ క్వాంటం కంప్యూటర్ కు భిన్నంగా మైక్రోసాఫ్ట్ మరో క్వాంటం కంప్యూటర్ ఉండనుంది. సాంకేతికంగా అత్యున్నతంగా క్వాంటం కంప్యూటర్లుసేవలందించునున్నాయి. వీటిలో సూపర్ కండక్టింగ్, ట్రాప్డ అయాన్, ఫోటానిక్, టోపో లాజికల్, న్యూట్రల్ ఆటమ్ లు ఉన్నాయి. అమరావతిలో క్వాంటం వ్యాలీలో మైక్రోసాఫ్ట్ కొత్త భవనం కట్టనుంది. ఇది నాలుగు వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుంది. అయితే ఈ భవనం మైక్రోసాఫ్ట్ కడుతుందా? ప్రభుత్వం కట్టి ఇస్తుందా అన్నది తెలియడం లేదు. ఎంవోయూ సమయంలో దీనిపై స్పష్టత రానుంది.వాస్తవానికి అమెరికాలోని మైక్రోసాఫ్ట్ ప్రధాన కార్యాలయంలో 50 క్యూ బిట్స్ సామర్థ్యంతో క్వాంటం కంప్యూటర్ ను ఏర్పాటు చేసింది. అయితే క్వాంటం టెక్నాలజీ పై ఏపీ ప్రభుత్వం మొగ్గు చూపుతున్న నేపథ్యంలో అమరావతిలో పరిశోధనా కేంద్రం కోసం ఎంచుకుంది. ఇప్పటికే మైక్రోసాఫ్ట్ హైదరాబాదులో ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేసుకున్న సంగతి తెలిసిందే. అమరావతి క్వాంటం వ్యాలీలో 90 లక్షల చదరపు అడుగుల సదుపాయాలను కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందులో 40 చదరపు అడుగులు ఐబీఎం కోసం, ఐటీ హార్డ్వేర్ తయారీ కంపెనీల కోసం ఒక భవనాన్ని నిర్మించాలని నిర్ణయించింది. అయితే ఇప్పుడు మైక్రోసాఫ్ట్ వస్తుండడంతో ప్రపంచ దిగ్గజ సంస్థల చూపు అమరావతి పై పడే అవకాశం ఉంది.ప్రపంచ ప్రఖ్యాత గూగుల్ అమెజాన్, అయాన్ క్యు వంటి సంస్థలు క్వాంటం కంప్యూటింగ్ రంగంలో అనేక సాంకేతికలపై పరిశోధనలు చేస్తున్నాయి. అమరావతిలో క్వాంటం వ్యాలీకి సంబంధించి అనుకూల వాతావరణం ఏర్పాటు చేయాలన్నది చంద్రబాబు టార్గెట్. తద్వారా ప్రపంచంలో క్వాంటం ద్వారా రాణించాలనుకుంటున్న దిగ్గజ సంస్థలను తన వైపు తిప్పుకోవాలన్నదే చంద్రబాబు లక్ష్యం. మైక్రోసాఫ్ట్ లాంటి దిగ్గజ సంస్థ అమరావతికి వస్తే మాత్రం.. ఒక విధంగా చెప్పాలంటే అనుకూల వాతావరణం ఏర్పాటు అవుతుంది. స్వల్ప కాలంలోనే అమరావతి క్వాంటం వ్యాలీ అంతర్జాతీయ స్థాయికి ఎక్కడం ఖాయం.

# సింగరాయకొండలో కనిపించని పెద్ద భవనాలు




ఒంగోలు, జూలై 17, భారీగా సంపాదించినా..కోట్ల ఆస్తులున్నా..ఎంత గొప్పోళ్లైనా..ఎవ్వరైనా భగవంతుడి ముందు తగ్గాల్సిందే. భక్తులకు ఈ విషయం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు..కానీ ఏకంగా ఓ ఊరు ఊరంతా తగ్గుతూనే వస్తున్నారు. తరతరాలుగా ఇదే సంప్రదాయం పాటిస్తున్నారు. దేవుడిపై ఉన్న భయమో–భక్తో కానీ పూర్వకాలం నుంచి పెద్దలు అనుసరిస్తున్న కట్టుబాటుని దాటే సహసం ఎవరూ చేయడం లేదు. ఊరి పేరు పాత సింగరాయకొండ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉమ్మడి ప్రకాశం జిల్లా సింగరాయకొండ రైల్వే స్టేషన్ కి 3 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ఊర్లో నివాసం ఉండేవారంతా బాగా స్థిరపడినవారే..అంటే ఆర్థికంగా ఓ అడుగుపైన ఉన్నవారే. కానీ ఈ ఉర్లో ఎక్కడా బహుళ అంతస్తుల భవనాలు కనిపించవు. అంతెందుకు..కనీసం ఇంటికి సెకెండ్ ఫ్లోర్ వేయరు. ఎన్ని కోట్లు మూలుగుతున్నా, ఎంత సంపాదించినా తరతరాలుగా ఇదే కట్టుబాటును అనుసరిస్తున్నారు. పాత సింగరాయకొండలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఉంది. ఈ స్వామివారంటే స్థానికులకు ఎంతో భక్తి. ఎంత అంటే..ఈ ఊర్లో ఉండే ఒక్క నివాసం కూడా స్వామివారి ఆలయాన్ని మించిన ఎత్తులో ఉండకూడదు. తరతరాలుగా ఇదే నియమం పాటిస్తున్నారు. ఒకప్పుడు పూరిపాకలు ఉండేవి, ఆ తర్వాత అవి పెంకుటిల్లుగా మారాయి..ఆ తర్వాత డాబాలొచ్చాయి..అంతే..అక్కడితోనే ఆగిపోయారు. మరో ఫ్లోర్ అదనంగా వేసే సాహసం మాత్రం చేయలేదు. స్వామివారి ఆలయం కన్నా ఏ ఇల్లు కూడా ఎత్తుగా కనిపించకూడదు అనే నియమానికి కట్టుబడి ఉండిపోయారు. ఒకప్పుడు అక్కడో గ్రామం ఉందని దూరంనుంచి వచ్చేవారికి తెలిపే సిగ్నల్ ఆలయం. ఆలయం ధ్వజస్తంభం, గోపురం చూసి ఇక్కడో గుడి ఉందంటే నివాసాలున్నాయని అర్థం చేసుకునేవారు బాటసారులు. పైగా ఎక్కడైనా ఆలయం ఉందంటే..ఆ చుట్టుపక్కల నివాసయోగ్యమైన స్థలంగా భావించేవారు. పండుగలు, వేడుకలు, ఒక్కోసారి పంచాయితీలు కూడా ఆలయం వేదికగానే నడిచేవి. ఇప్పటికీ పాతసింగరాయకొండలో ఇదే పద్ధతి నడుస్తోంది. ఇల్లు ఉన్నవాళ్లు మరో ఇల్లు కట్టుకుంటారు కానీ మరో ఫ్లోర్ మాత్రం వేయరు.తాతముత్తాతల నుంచి ఇదే సంప్రదాయం అనుసరిస్తున్నారు. అందుకే వాళ్లని ఫాలో అయిపోతున్నాం అంటారు స్థానికులు ఇక్కడ మొత్తం 1500 పైగా నివాసాలున్నాయి. రోడ్ దాటిన తర్వాత మరికొన్ని నివాసాలున్నాయి. వాస్తవానికి ఇది సింగరాయకొండ...కానీ ఊరి పరిధి పెరిగిన తర్వాత కొత్త సింగరాయకొండ అనడం మొదలుపెట్టారు. దీంతో ఈ ప్రదేశం పాతసింగరాయకొండగా స్థిరపడింది. ఇళ్ల సంఖ్య పెరుగుతోంది కానీ పైన మరో ఫ్లోర్ మాత్రం వేయరు అని పంచాయతీ ఆఫీసులో పనిచేసే సోము చెప్పారు. డబ్బుల్లేకకాదు.. కానీ స్వామిని మించి ఉండకూడదు అనే నియమం.ఎవరైనా ఆలయ నిర్మాణాన్ని దాటి కడితే ఆ భవనం కూలిపోతుందని అక్కడే పుట్టి అక్కడే పెరిగిన ఓ పెద్దావిడ చెప్పారు . వాస్తవానికి మూడు అంతస్తులు నిర్మించినా కొండంత ఎత్తురాదు కానీ పూర్వకాలం నుంచి ఉండిపోయిన నమ్మకం అది. భక్తో, భయమో కానీ ఈ ఊర్లో ఈ సెంటిమెంట్ బలపడిపోయిందంటారు అక్కడున్న పురోహితులు. దక్షిణ సింహాచలంగా పిలిచే ఆ ఆలయాన్ని పల్లవులు కట్టించారు...విజయనగరం చక్రర్తులు అభివృద్ధి చేశారని అక్కడున్న శాసనాల్లో ఉంది. భక్తులకు ఈ విషయం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు..కానీ ఏకంగా ఓ ఊరు ఊరంతా తగ్గుతూనే వస్తున్నారు. తరతరాలుగా ఇదే సంప్రదాయం పాటిస్తున్నారు. దేవుడిపై ఉన్న భయమో–భక్తో కానీ పూర్వకాలం నుంచి పెద్దలు అనుసరిస్తున్న కట్టుబాటుని దాటే సహసం ఎవరూ చేయడం లేదు. ఊరి పేరు పాత సింగరాయకొండ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉమ్మడి ప్రకాశం జిల్లా సింగరాయకొండ రైల్వే స్టేషన్ కి 3 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ఊర్లో నివాసం ఉండేవారంతా బాగా స్థిరపడినవారే..అంటే ఆర్థికంగా ఓ అడుగుపైన ఉన్నవారే. కానీ ఈ ఉర్లో ఎక్కడా బహుళ అంతస్తుల భవనాలు కనిపించవు. అంతెందుకు..కనీసం ఇంటికి సెకెండ్ ఫ్లోర్ వేయరు. ఎన్ని కోట్లు మూలుగుతున్నా, ఎంత సంపాదించినా తరతరాలుగా ఇదే కట్టుబాటును అనుసరిస్తున్నారు. ఒకప్పుడు అక్కడో గ్రామం ఉందని దూరంనుంచి వచ్చేవారికి తెలిపే సిగ్నల్ ఆలయం. ఆలయం ధ్వజస్తంభం, గోపురం చూసి ఇక్కడో గుడి ఉందంటే నివాసాలున్నాయని అర్థం చేసుకునేవారు బాటసారులు. పైగా ఎక్కడైనా ఆలయం ఉందంటే..ఆ చుట్టుపక్కల నివాసయోగ్యమైన స్థలంగా భావించేవారు. పండుగలు, వేడుకలు, ఒక్కోసారి పంచాయితీలు కూడా ఆలయం వేదికగానే నడిచేవి. ఇప్పటికీ పాతసింగరాయకొండలో ఇదే పద్ధతి నడుస్తోంది. ఇల్లు ఉన్నవాళ్లు మరో ఇల్లు కట్టుకుంటారు కానీ మరో ఫ్లోర్ మాత్రం వేయరు.తాతముత్తాతల నుంచి ఇదే సంప్రదాయం అనుసరిస్తున్నారు. అందుకే వాళ్లని ఫాలో అయిపోతున్నాం అంటారు స్థానికులు పల్లవుల కాలం నుంచి ప్రాముఖ్యత కలిగిన ఈ ఆలయాన్ని విజయనగర రాజులు కూడా సందర్శించారు..దానాలు చేశారని ఇక్కడ శాసనాల్లో ఉంది. ఇక్కడ మొత్తం 1500 పైగా నివాసాలున్నాయి. రోడ్ దాటిన తర్వాత మరికొన్ని నివాసాలున్నాయి. వాస్తవానికి ఇది సింగరాయకొండ...కానీ ఊరి పరిధి పెరిగిన తర్వాత కొత్త సింగరాయకొండ అనడం మొదలుపెట్టారు. దీంతో ఈ ప్రదేశం పాతసింగరాయకొండగా స్థిరపడింది. సంఖ్య పెరుగుతోంది కానీ పైన మరో ఫ్లోర్ మాత్రం వేయరు అని పంచాయతీ ఆఫీసులో పనిచేసే సోము చెప్పారు. మొత్తానికి భక్తో–భయమో పాత సింగరాయకొండవాసులు అనుసరిస్తున్న ఈ నియమం ఇప్పటికి అయితే కొనసాగుతోంది..మరి భవిష్యత్ తరాలు కూడా అనుసరిస్తారా?...

# ఇంకా ఉందంటున్న నారాయణ

గుంటూరు, జూలై 17, అమరావతి రెండో దశ భూసమీకరణపై మంత్రి నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి భవిష్యత్తు అవసరాల దృష్ట్యా రెండో దశలో సుమారుగా 34 వేల ఎకరాల భూమిని సమీకరించాలని ప్రభుత్వం భావించింది. 13 గ్రామాల పరిధిలో ఈ భూములను సమీకరించాలని ప్రతిపాదించారు. ఇందుకోసం పలు గ్రామాలలో గ్రామసభలు కూడా నిర్వహించారు. అయితే అమరావతి రెండో దశ భూసమీకరణ ఆగిందంటూ సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ వార్తలపై మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ క్లారిటీ ఇచ్చారు.రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని ఏపీ ప్రభుత్వం చెప్తోంది. మూడేళ్లలోగా అమరావతిలో తొలి దశ నిర్మాణాలను పూర్తి చేయాలనే పట్టుదలతో ఉంది. ఇక అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో.. అమరావతిలో ఇంటర్నేషనల్ ఎయిర్పోర్టు, స్పోర్ట్స్ సిటీ, అమరావతి క్రికెట్ స్టేడియం వంటి నిర్మాణాలను చేపట్టాలని ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. రాజధాని అమరావతి కోసం తొలి దశలో 33 వేల ఎకరాలు సమీకరించగా.. రాజధాని భవిష్యత్తు అవసరాల దృష్ట్యా రెండో విడతలో మరో 34 వేల ఎకరాలు సమీకరించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. అయితే రెండో విడత భూసమీకరణకు రైతుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని.. అమరావతి రెండో దశ భూసమీకరణ ఆగిపోయిందంటూ సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో అమరావతి రెండో దశ భూసమీకరణపై మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ క్లారిటీ ఇచ్చారు.

# చంద్రబాబు సొంత ఇలాకాలోనే ఇబ్బందులా


అమరావతి, జూలై 17, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ఇప్పుడు అమరావతి రైతుల్లోనే అసంతృప్తి పెరుగుతుంది. ఇచ్చిన భూములను డెవలెప్ చేయకుండా ఇంకా భూములు కావాలంటూ సమీకరణకు సిద్ధమవుతుండటాన్ని తప్పుపడుతున్నారు. నిజానికి చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా అమరావతి రైతులు ధర్నాకు దిగాలని నిర్ణయించినా, అది నారా లోకేశ్ జోక్యంతో విరమించుకున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. అంటే రైతులు మరో విడత భూ సమీకరణకు వ్యతిరేకంగా ఉన్నారని స్పష్టంగా అర్థమవుతుంది. ముందు తీసుకున్న భూములను అభివృద్ధి చేసిన తర్వాత మిగిలిన భూములను అవసరమైతే సేకరించడంలో తప్పులేదని, అదే సమయంలో ఒక్కటీ పూర్తి చేయకుండా, రైతులకు మేలుచేయకుండా మరోసారి భూ సమీకరణ చేయడాన్ని అమరావతి రైతులే ప్రశ్నిస్తున్నారంటే చంద్రబాబుకు ఊహించని షాక్ అని చెప్పక తప్పదు. ఇందుకు ఉదాహరణలతో చంద్రబాబు నిర్ణయాన్ని తప్పుపడుతూ సెటైర్లుపడుతున్నాయి. ఒక మెకానిక్ వద్దకు మోటారుబైక్ ను తీసుకెళి రిపేర్ చేయమంటే... దానిని బాగు చేసేలోపు మరొక బైక్ రాగానే దానికి మరమ్మతులుచేయడానికి వెళ్లినట్లుగా ఉందని సెటైర్లు వేస్తున్నారు. అంటే ముందు ఇచ్చిన బైక్ రిపేర్ కాదు. తర్వాత ఇచ్చిన బైకుకు కూడా మోక్షం కలగదు అంటూ ఎద్దేవా చేస్తున్నారు. చంద్రబాబు మరో విడత భూ సమీకరణ కూడా ఇలాగే ఉందని అంటున్నారు. అమరావతి భూ సమీకరణకు సీఆర్డీఏ సమావేశంలో అమోదించారు. దాదాపు రెండో విడత ఇరవై వేల ఎకరాలను సేకరించాలని నిర్ణయించారు. ఇందుకు అధికారులతో పాటు ఎమ్మెల్యేలు కూడా రంగంలోకి దిగి రైతులను ఒప్పించే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగానే పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తీరుపై రైతుల్లో ఆగ్రహం వ్యక్తమవుతుంది.. రాజధాని అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటి పరిశ్రమల ఏర్పాటు కోసం రెండోదశ భూసమీకరణ చేపట్టాలని నిర్ణయించిన ప్రభుత్వం కొంతకాలం వెయిట్ చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. దాదాపు 20, 496 ఎకరాలు సమీకరణ కింద తీసుకోవాలని ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సిఆర్డిఏ అథారిటీ సమావేశంలో నిర్ణయించారు. దానిపై క్యాబినెట్లోనూ చర్చ జరిగింది. ఆమోదించిన సమయంలో ఎప్పుడు నోటిఫికేషన్ ఇవ్వాలనే అంశం నిర్ణయించలేదు. దీంతో పూలింగ్ ప్రక్రియను ప్రారంభించలేదు. ఇప్పటికే. పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అందరి కంటే ముందుగా అమరావతి మండల పరిధిలోని గ్రామాల్లో సమీకరణ ప్రక్రియపై రైతులతో సమావేశాలు నిర్వహించారు. అప్పట్లో రైతుల్లో పెద్దగా అవగాహన లేకపోవడంతో ఎమ్మెల్యే చెప్పారనే పేరుతో తలూపినా, ఈలోపు వారందరూ గత పూలింగు ఏరియాలో ఉన్న పరిస్థితులపై అధ్యయనం చేసిన తర్వాత భూములు ఇవ్వకూడదనే నిర్ణయానికి వచ్చారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి రావడంతో నోటిఫికేషన్ ను నిలిపేశారు.గతంలో సమీకరణకు ఇచ్చిన ప్రాంతంలో ప్లాట్లనే అభివృద్ధి చేయలేదనే అంశంపై రాజధాని రైతులు అసంతృప్తిగా ఉన్నారు. తమకు డెవలెప్ చేసిన ప్లాట్లు ఇస్తే వాటిని విక్రయించి తమ పిల్లల పెళ్లిళ్లు జరపుకుంటామని, పదేళ్లవుతున్నా ఇంకా అక్కడ ఎలాంటి అభివృద్ధి లేదని రైతులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.కానీ రైతులకు త్వరలోనే అభివృద్ధి చేసిన ప్లాట్లను ఇస్తామని ప్రభుత్వం చెబుతున్నా వారికి నమ్మకం కలగడం లేదు. ప్రతి పనికీ డెడ్ లైన్ పెట్టే చంద్రబాబు నాయుడు తమకు ఇచ్చే ప్లాట్ల విషయంలో మాత్రం డెడ్ లైన్ ఎందుకు పెట్టడం లేదని రైతులు నిలదీసేపరిస్థితికి వచ్చింది. రైతులకు ఇవ్వాల్సిన కౌలును చెల్లించేలా ఏర్పాట్లు చేస్తున్నామని గ్రామాల్లో ప్రచారం చేశారు. మొత్తం మీద రెండో దశ భూసమీకరణ నిలిపేశారని అధికారులే ఆఫ్ ది రికార్డుగా చెబుతున్నారు. త్వరలోనే పూలింగ్ కు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల తర్వాతనే ప్రక్రియ మొదలవుతుందని చెబుతున్నారు.

# నారా లోకేష్ ని కలిసిన సీడ్ చైర్మన్ సుబ్బారెడ్డి...



విభారె న్యూస్ డోన్ మా ప్రతినిధి:- జూలై 17 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మరియు తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి ఉండవల్లి లోని వారి నివాసం నందు కలసిడోన్ నియోజకవర్గంలో కష్టపడిన టిడిపి నాయకులకు, కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తూ పదవులు ఇవ్వాలని ఆయన కోరారు.యువగళం పాదయాత్రలో ప్యాపిలి పట్టణంలో 900కీ.మీ శిలాఫలకం ఆవిష్కరణ చేసినపుడు గుండాల ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మిస్తామన్నా ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు.అదేవిధంగా డోన్ నియోజకవర్గం ప్రస్తుత పరిస్థితుల గురించి మాట్లాడటం జరిగింది.

## నేడు శ్రీ కాశీ విశాలాక్షి అమ్మవారికి శాకంభరి ఉత్సవం :శ్రీ యాదవల్లి కార్తికేయ శర్మ



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 17-శ్రీ కాశీ విశాలాక్షి అమ్మవారికి శాకంభరి ఉత్సవం ఘనంగా నంద్యాల కోదండరామాలయం లో శ్రీ భగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు శ్రీ యాదవల్లి కార్తికేయ శర్మ గురువారం ఒ ప్రకటన లో తెలిపారు. ఆయన మాట్లాడుతూ చరాచర జగత్తును దుర్గ మాసురుడు బాధనుండి విముక్తి చేసిన జగదాంబిక లోకంలో ఉండే కరువు, క్షామం, అనావృష్టి బాధల నుండి లోకాలను కాపాడటం కోసం స్వీకరించిన అవతారం శాకంబరీదేవి. అటువంటి చల్లని తల్లి అనుగ్రహం కలగటం కోసం సప్తనవరాత్రులు (వారాహి నవరాత్రులు) గా పిలువబడే పవిత్ర అషాఢమాసంలో చివరి శుక్రవారం రోజున అమ్మవారిని అనేక కూరగాయలతో, ఆకు కూరలతో విశేషంగా అలంకరిపంజేసి లోకానికంతటికి జగదాంబ అనుగ్రహం కలుగటం కోసం చేస్తున్నామని తెలిపారు. అలాగే సామూహికి " ఉచిత కుంకుమార్చన" సంకల్పించడమైనది. కావున మహిళలు, కన్యలు అందరూ పాల్గొని అమ్మవారి అనుగ్రహపాత్రలు కాగలరని కోరుచున్నామన్నారు.

## పారిశుధ్యం మెరుగు పడాల్సిందే


### మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 17- పట్టణంలో పారిశుధ్యం మెరుగుపడాల్సిన అవసరం ఉందని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న పేర్కొన్నారు . గురువారం ప్రతి ఇంటికి వెళ్లే తాగునీరు పూర్తి సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఎమ్ ఈ గురప్పయాదవ్ కు సూచించారు . పట్టణంలో విస్తృతంగా పర్యటించి అధికారులకు , సిబ్బందికి పలు సూచనలు చేశారు. అంటువ్యాధుల సీజన్ కావడంతో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు , ముఖ్యంగా తాగునీరు, తినుబండారాలు, పరిసరాల విషయంలో పౌరుల బాధ్యతను గుర్తు చేయాలని, అదే సమయంలో శానిటేషన్ యంత్రాంగం వారి విధులను మరింత చిత్తశుద్ధితో నిర్వర్తించాలన్నారు. వార్డుల వారీగా శానిటేషన్ పనులను ఆయన పరిశీలించారు. కమిషనర్ వెంట ప్రజారోగ్యం, ఇంజినీరింగ్, పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళికా విభాగాలతో పాటు ఆయా సచివాలయాల సిబ్బంది ఉన్నారు

## సీఎం ను మర్యాదపూర్వకంగా కలిసిన గోస్పాడు సొసైటీ అధ్యక్షులు -

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 17-నంద్యాల జిల్లా మల్యాల వద్ద హెచ్ ఎన్ ఎస్ ఎస్ నుండి నీటిని విడుదల చేసే కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కర్నూలు ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ కు గురువారం విచ్చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రిని నంద్యాల నియోజకవర్గం గోస్పాడు సొసైటి అధ్యక్షులు వీరేంద్ర సింహ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛనీ అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నంద్యాల టిడిపి నాయకులు ఉన్నారు



# దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు

విభారే. శ్రీశైలంప్రతినిధి.లోకకల్యాణంకోసం శ్రీశైలం దేవస్థానం గురువారం రోజు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది.ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది.ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది.ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి.లోకోద్ధరణకోసమై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు.అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు.శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది.నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు.శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.



# రోడ్లపై చేపలు పడుతూ...








విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:- జూలై 17సిసి రోడ్లు,కాలువలు ఏర్పాటు చేయాలని రోడ్లపై చేపలు పడుతూ సిపిఎం పార్టీ నాయకుల వినూత్న నిరసన సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్.డోన్ మున్సిపాలిటీగా ఏర్పడి 20 సంవత్సరాలు గడిచిన అనేక వార్డులలో సిసి రోడ్లు కాలువలు లేక కాలనీలోని రోడ్లన్నీ చిన్నపాటి చెరువులుగా తయారయ్యాయని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్,ఐద్వా నాయకురాలు షేమిమ్ బేగం,సిరినా ఆరోపించారు. గురువారం పట్టణంలోని శ్రీరామ్ నగర్, వైయస్ నగర్,నల్లగుట్ట ఏరియాలలో సిసి రోడ్లు, కాలువలు ఏర్పాటు చేయాలని లేని కారణంగా ఎక్కడికక్కడ వర్షపు నీరు చేరి చిన్నపాటి చెరువులుగా మారిన రోడ్లపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు చేపలు పడుతూ వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి వారు మాట్లాడుతూ 20 సంవత్సరాలు మున్సిపాలిటీగా ఏర్పడి అయినా ఇంకా సిసి రోడ్లు కాలువలు లేక అనేక కాలనీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అనేకమంది అంటూ రోగాల బారిన పడుతూ ఆసుపత్రుల పాలవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు శివారు ప్రాంతాల పేద ప్రజలు నివసిస్తున్న కాలనీల పట్ల మున్సిపల్ అధికారులు కనీస సౌకర్యాలు కల్పించడంలో సీత కన్ను వివరించడం చాలా దుర్మార్గమని వారన్నారు ఆస్తి ఇంటి నీటి పన్నులు వేల రూపాయలు పేద ప్రజల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్న మున్సిపల్ అధికారులకు వారికి కనీస సౌకర్యాలు అయిన కల్పించాలన్న ఇంగిత జ్ఞానం లేకపోవడం చాలా దుర్మార్గమని వారన్నారు 20 సంవత్సరాల నుండి అనేక పార్టీల మున్సిపల్ పాలక పక్షాలుగా వ్యవహరించిన పేద ప్రజల సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయి కానీ వారి సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని వారు తెలిపారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం దాటిపోయిన ఇక్కడ ఉన్న కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యే మున్సిపాలిటీలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు పేద ప్రజల కనీస సౌకర్యాల పైన మున్సిపల్ అధికారులను ప్రశ్నిస్తే తొమ్మిది కోట్లకు పైగా నిధులు సిసి రోడ్లు కాలువలు ఏర్పాటు చేయడానికి మంజూరు అయ్యాయని గొప్పలు చెబుతున్నారు కానీ కనీస సౌకర్యాల కల్పన మాత్రం ఆచరణకు నోచుకోవడం లేదని వారన్నారు ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి సిసి రోడ్లు కాలువలు ఏర్పాటు చేసి ప్రజల కు కనీస సౌకర్యాలు కల్పించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారి ఉద్యమాలు నిర్వహించి మున్సిపల్ అధికారుల మొండివైఖరిని ఎండ కడతామని వారు హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో రాజు,సుంకన్న, లక్ష్మీదేవి,హుస్సేన్ బి, నాగేంద్రమ్మ,సుంకులమ్మ, మా దేవి,సులోచన తదితరులు పాల్గొన్నారు.

# తోక జాడిస్తే కత్తిరిస్తా :సీఎం చంద్రబాబు నాయుడు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 17- తోక జాడిస్తే కత్తి రిస్తానని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. గురువారం మల్యాల వద్ద సభలో మాట్లాడారు. గతంలో నేను మాత్రమే పరుగులు పెట్టేవాడిని.. ఇప్పుడు నాతో పాటు ప్రజా ప్రతినిధులను.. అధికారులను కూడా పరుగులు పెట్టిస్తాను.ప్రభుత్వం మామిడి రైతులకు అండగా నిలుస్తుంటే.. చిత్తూరు వెళ్లి రోడ్ల మీద మామిడి కాయలు పోసి దుర్మార్గం చేశారు.. కుట్రలు పన్నారు. వివేకా మరణాన్ని గుండెపోటు అన్నారు.. ఆ తర్వాత గొడ్డలి పోటు అని తేలింది.ఆ హత్య నెపాన్ని నాపైనే నెట్టారు. తాను చేసిన నేరాన్ని ఓ ముఖ్యమంత్రి పైనే నెట్టగలిగారంటే.. సామాన్యులు ఓ లెక్కా.వివేకా హత్య కేసులో అరెస్ట్ కాకుండా ఉండేందుకు కర్నూల్లోనే ఉండి గుండెపోటు డ్రామా ఆడారు.ఇకపై నన్ను మోసం చేయలేరు.. తోక జాడిస్తే.. కత్తిరిస్తారాయలసీమలో ముఠా కక్షలను నేనే తుదముట్టించాను.. సొంత పార్టీ వారినైనా నేను వదిలిపెట్టలేదు.సీమలో ముఠాలు లేకుంటే.. ఈ ప్రాంతం దేశంలో అద్భుతమైన అభివృద్ధి సాధిస్తుంది.నక్సలిజం వద్దని చెబితే.. నన్ను అంతమొందించేందుకు క్లైమోర్ మైన్లు పెట్టారు.ఓ పార్టీకి రాయలసీమ అంటే రాజకీయం. నాకు రాయలసీమ అంటే నీళ్లు అభివృద్ధి. అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

# రాబోయే రోజులలో ప్రతి ఎకరాకు సాగునీరు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 17-రాయలసీమ ప్రాంతాలకు సాగు నీరు ఇవ్వడం రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు కే సాధ్యమని జిల్లా ఇన్చార్జి మంత్రి పయ్యావుల కేశవ్,రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు నంద్యాల జిల్లా, నందికొట్కూరు మండలం, మల్యాల ఎత్తిపోతల పథకం నుంచి కృష్ణా జలాలను హంద్రీ నీవా సుజల స్రవంతి ప్రధాన కాలువకు విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముందుగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... రాయలసీమ ప్రాంతాలకు సాగునీరు ఇవ్వడం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే సాధ్యమవుతుందన్నారు. గతంలో ఎంతోమంది నాయకులు పరిపాలన చేశారని కానీ ఇది ఎవరి వల్ల సాధ్యం కాలేదన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 3890 కోట్ల రూపాయలు ఖర్చు చేసి554 కిలోమీటర్ల వరకు హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ విస్తరణ పనులు పూర్తి చేసి నీరు విడుదల చేయడం ప్రతి ఒక్కరూ గర్వించదగ్గ విషయమన్నారు. గతంలో ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్న ప్రభుత్వం సాగునీటి పట్ల రైతుల గురించి ఏమి పట్టించుకోలేదని ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే రాత్రింబవళ్లు కష్టపడి కాలువ విస్తరణ పనులు పూర్తిచేసి నేడు నీరు విడుదల చేయడం జరిగిందన్నారు. రైతులు ప్రజల క్షేమం కోరే ఇలాంటి మంచి ప్రభుత్వం పదికాలాల పాటు ఉండేటట్లు ప్రతి ఒక్కరు ప్రభుత్వానికి సహకరించాలన్నారుజిల్లా ఇన్చార్జి మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.... రాబోయే రోజులలో రాయలసీమ ప్రాంతంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించి రైతుల ముఖంలో చిరునవ్వు చూడడం జరుగుతుందన్నారు. గతంలో రైతుల గురించి ఎవరూ పట్టించుకునే నాధుడే లేరని కూటం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా జీవిస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు పండ్ల తోటల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించి ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ గా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గతంలో చెడిపోయిన రాష్ట్రాన్ని గాడిని పెట్టేందుకు సీఎం గారు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ.



విభారే న్యూస్ కర్నూలు జిల్లా ప్రతినిధి జూలై 17..నంద్యాల జిల్లా మల్యాల వద్ద హెచ్ ఎన్ ఎస్ ఎస్ నుండి నీటిని విడుదల చేసే కార్యక్రమంలో పాల్గొనేం దుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కర్నూలు ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ కు గురువారం విచ్చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రిని కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛనీ అందజేశారు.

## నీటిని సద్వినియోగం చేసుకోవాలి

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 17-మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద స్విచ్ఛాన్ చేసి హంద్రీ-నీవా కాల్వలకు నీటిని విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు.శ్రీశైలం బ్యాక్ వాటర్స్ నుంచి సీమ జిల్లాలకు హంద్రీ-నీవా కాల్వ ద్వారా నీటి విడుదల.మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని సందర్శించిన చంద్రబాబు.శ్రీశైలం బ్యాక్ వాటర్స్ నుంచి సీమ జిల్లాలకు వివిధ కాల్వలకు.. రిజర్వాయర్లకు విడుదల చేసిన నీటిని సక్రమంగా వినియోగించుకునేలా ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలని చంద్రబాబు సూచనలిచ్చారు .ఇరిగేషన్ శాఖ అంటే ప్రాజెక్టులు.. కాల్వలే కాకుండా.. భూగర్భ జలాల వినియోగం వంటివి కూడా చూసుకోవాలన్న సీఎం చంద్రబాబు నాయుడు .తిరుపతి వద్ద గాలేరు-నగరి, హంద్రీ-నీవా, సోమశిల-స్వర్ణముఖి కలిసేలా ప్రణాళికలు చేసుకోవాలని చంద్రబాబు ఆదేశం.మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద పూజలు నిర్వహించిన సీఎం చంద్రబాబు.చంద్రబాబు వెంట మంత్రులు నిమ్మల, పయ్యావుల, బీసీ జనార్దన్ రెడ్డి, ఫరూక్, ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు. ఉన్నారు



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190